నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
8 | మహబూబ్‌నగర్, సోమవారం 2 జూన్ 2025 | MAHABUBNAGAR NARAYANPET

గత ప్రభుత్వానికి పేరు వస్తోందని..

కేసీఆర్ హయాంలోనే పీఆర్ ఎల్ఐ ప్రాజెక్టు పూర్తి కావ డు తోపాటు మొదటి రిజర్వాయర్‌లో రెండు టీఎం సీ ల నీళ్లను పంపింగ్ చేశాం. నాలుగు మోటర్లు సిద్ధంగా ఉన్నా బీఆర్ఎస్ ప్రభుత్వానికి పేరు వస్తోందని కృష్ణానది నీటిని రిజర్వాయర్‌లోకి పంపింగ్ చేయకుండా ఏపీ ప్రభుత్వానికి తాకట్టు పెట్టారు. ఈ ఏడాది కూడా వరద వస్తోంది రిజర్వాయర్లలో ఇంజినీరింగ్ అధికారుల సూచన మేరకు వన్ బై థర్డ్ పద్ధతిలో నీటి నిల్వ చేయాలని చెప్పుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అంటే మళ్లీ తెలంగాణ నీళ్లను ఆంధ్రకు అప్పజెప్పినట్లు అవుతోంది. తెలంగాణ ప్రజలు, ఉమ్మడి పాల మూరు రైతుల దృష్టిలో విలన్‌గా మారకముందే ప్రభుత్వం మొద్దు నిద్ర వదలి కృష్ణానది నీటిని వినియో గి చ్కోవాలి.

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

హరీశ్‌రావు, లక్ష్మారెడ్డిలకు స్వాగతం పలుకుతున్న రాజాపూర్ మండల నాయకులు

తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష

- మాజీ మంత్రి హరీశ్‌రావు

బాలాన గ్ర/రాజా పుల్, జూన్ 1 : తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామరక్ష అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాజా పుల్ మండలం అంజమ్మ తండాలో మాజీ జెడ్పీటీసీ మోహన్‌నాయక్ తనయుడు గోవర్ధన్‌నాయక్ పెండ్లి వేడుకల్లో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన విందుకు మాజీ మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై పెద్దాయపల్లి స్టేజీ వద్ద బాలాన గ్ర మండల బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, చెన్నారెడ్డి, గణేశ్‌గౌడ్, వెంకటా చారి, శ్రీనివాసరావు, శ్రీకాంత్‌రెడ్డి, సమీఉల్లా, రవి పటాకులు కాల్చి..పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాలు, పూల మాలలతో మాజీ మంత్రులు హరీశ్‌రావు, లక్ష్మారెడ్డిలను సన్మానించారు. రంగా డ్డిగూడ స్టేజీ వద్ద రాజా పుల్ మండల నాయకులు అభిమన్యురెడ్డి, డీసీఎమ్మెస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం యాబ్, అన్నగళ్ల నర్సింహులు, గంగా ధ్ గౌడ్, శ్రీనివాసరెడ్డి హరీశ్‌రా వు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానిం చారు.

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి

డాలస్ సాంస్కృతిక దినోత్సవంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూ బ్‌నగర్ అర్బన్, జూన్ 1 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేం దుకు అమలుకు సాధ్యంకానీ హామీలను ప్రకటించి అధికారం చేపట్టిందని మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్ ఆరో పించారు. ఆదివారం అమెరికాలోని డాలస్‌లో గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిం చు సాంస్కృతిక దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. కాంగ్రెస్ పాలనలో ఏ వర్గం కూడా సంతో షంగా లేరని చెప్పారు. ఎన్ఆర్ ఐలు తెలంగా ణలో పెట్టు బడులు పెట్టేందుకు ముందుకు రావాలన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో ఐటీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. విదేశాల్లో ఉన్న తెలు గువారంతా కలిసి ఉండటం సంతోషానిచ్చిందని మన సంప్ర దాయాలను వచ్చే తరాలకు తెలియ జేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కన్సెల్టెంట్ జనరల్ ఆఫ్ ఇండియా రమేశ్‌బాబు, పద్మశ్రీ అవార్డు గ్రహీత విఠలా చార్య, సెనెటర్ షాన్‌స్టిల్, జార్జియ ప్రతినిధి జోన్స్ కార్టర్, ప్రోటెమ్ మేయర్ దిలీప్ తుంకి, కౌన్సిల్ మెంబర్ బోబ్ ఎర్ర విళ్లి, జాన్స్ క్రీక్ సిటీ, పోలీస్ చీఫ్‌మార్క్ మిచెల్ తదితరులు పాల్గొన్నారు.

- కృష్ణానదికి పెరిగిన వరద
- శ్రీశైలంలో పవర్ జనరేట్ చేస్తున్న ఏపీ ప్రభుత్వం
- త్వరలో పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తే ఆలోచన
- మీన మేషాలు లెక్కిస్తున్న తెలంగాణ సర్కారు
- మొద్దునిద్ర వీడాలని సాగు నీటిరంగ నిపుణుల సూచన

పాలమూరుకు.. పారేదెప్పుడో..?

కృష్ణానదికి వరద వచ్చినా పంప్ హౌస్‌లోకి నీళ్లను తీసుకోలేని దృశ్యం

కొల్లాపూర్, జూన్ 1 : రోహిణి కార్తెలోనే కృష్ణానదికి వరద వస్తోంది. వరద నీటిని ఒడిసిపట్టేం దుకు పక్క రాష్ట్రం ప్రణాళికలు వేస్తుంటే కృష్ణానదిలో అత్యధిక భాగం వాటా కలి గి న తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పాలకులు అందాల భామల ఉచ్చులో పడి సాగునీటిపై మీన మేషాలు లెక్కిస్తున్నారు. రాష్ట్రానికి సాగు, తాగు నీరు అందించే పాలమూరు-రంగా డ్డి, కల్వకుర్తి ప్రాజెక్టుల వద్ద నీటి లభ్యతపై కనీసం సంబం ధిత అధికారులతో రివ్యూ కూడా చేయ కుండానే విమర్శలు విని పిస్తున్నాయి. ఆదివారం నాటికి శ్రీశైలం ప్రాజెక్టుకు 829 అడుగుల వరకు వరద నీరు చేరడంతో రెండు రోజుల్లోనే పది అడుగుల మేరకు శ్రీశైలంలో నీటి నిల్వలు పెరిగాయి. దీంతో ఏపీ ప్రభుత్వం ముందు చూపుతో కృష్ణానది నీటిని దోచేం దుకు చూస్తోంది. గతేడాది భారీ వర్షాలు కురిసి కృష్ణానదికి భారీగా వరద వచ్చినా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల్లోని రిజర్వాయర్‌ల్లో ప్రభుత్వ నిబం ధన ల ప్రకారం నీటిని నిల్వ చేయలేదు. ఈసా డైా ప్రభుత్వం మొద్దునిద్రను వీడాలని సాగునీటి రంగ నిపుణులు సూచిస్తున్నారు.

గతేడాది భారీగా వరదలు వచ్చినా..

పాలమూరు జిల్లాను కరువు నుంచి కాపాడేందుకు గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పాల మూరు-రంగా డ్డి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి కృష్ణానది నీటిని స్వయంగా గత సీఎం కేసీఆర్ సెప్టెంబర్ 16, 2023లో అంజన గి రిజర్వాయర్‌లో రెండు టీఎం సీ ల నీటిని పంపింగ్ చేయిం చారు. గత ప్రభుత్వం హయాంలో మెగా బహుబలి ఒక మోటర్‌తోనే రెండు టీఎం సీ ల నీళ్లను పంపింగ్ చేస్తే గతేడాది కృష్ణానదికి భారీగా వరద వచ్చినా నాలుగు మెగా బహుబలి మోటర్లు కృష్ణానది నీటిని డ్రా చేసేందుకు సిద్ధంగా ఉన్నా నీటిని పంపింగ్ చేయ కపో యాయి. మే 1న ఇరి గేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులోని కొల్లాపూర్, కోడేరు మండలాల పరి ధిలోని పంప్ హౌస్, ఓపెన్ కెనాల్ పనులు, కల్వకుర్తి ఎత్తి పోతల పథకం మొదటి లిఫ్ట్, వనపర్తి జిల్లా పరి ధిలోని ఎదుల రిజర్వాయర్ స్టేజ్-2 పనులను పరిశీలిం చారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోగా వంద శాతం పనులు పూర్తి చేసి నీళ్లు ఇస్తామని తెలిపారు. మంత్రుల సమక్షంలోనే అధికారులు పీఆర్ఎల్ఐ మొదటి ప్యాకేజీ వద్ద నాలుగు మెగా మోటర్లు నీళ్లను పంపింగ్ చేసేం దుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అంతే కాదు మిగిలిన 10ల క్షు క్యూబిక్ మీటర్ల పనులు చేస్తే (గత ప్రభుత్వమే 90 శాతం పనులను పూర్తి చేసింది.) నార్లా పుల్, ఎదుల, వట్టెం, కరి వే రిజర్వాయర్లలో మంత్రుల అంచనాల ప్రకారమే ఇప్పటికే 50 టీఎం సీ ల నీళ్లను నిల్వ చేయవచ్చు కానీ గత ప్రభుత్వానికి పేరు వస్తోందని కృష్ణానది నీటిని పంపింగ్ చేయడం లేదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కనీసం ఇప్పటి డైా ప్రభుత్వం వచ్చే వరద నీటిని ఒడిసిపట్టేందుకు ఆలోచన చేయాల్సిన అవసరం ఉన్నది.

నీళ్లను దోచేందుకు సిద్ధం

కృష్ణానదికి ఎగువ నుంచి వరద జలాలు వస్తుంటే వెంటనే ఏపీ ప్రభుత్వం శ్రీశైలంలో పవర్ జనరేట్ చేస్తోంది. కృష్ణానదికి వరద వచ్చిన వెంటనే పోతిరెడ్డిపాడు నుంచి నీళ్లను దోచేం దుకు సిద్ధమ వుతున్నట్లు తెలుస్తోంది. కానీ కృష్ణానదిలో గతేడాది పూర్తి వాటాను విని యోగించుకో లే కో తెలంగాణ రాష్ట్రం ఈసారి కూడా పాత పద్ధతిని అవలంభించే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. పోతిరెడ్డిపాడుకు దీటుగా కృష్ణానదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కట్టి తెలంగాణ వాటాను తీసుకునేందుకు గత ప్రభుత్వం సిద్ధం చేస్తే ఈ ప్రభుత్వం మాత్రం మళ్లీ తెలంగాణ రాష్ట్రానికి తెలంగాణ రైతాంగానికి చెందాల్సిన నీటి వాటాను ఏపీకి తాకట్టు పెట్టేందుకు సిద్ధమైనట్లు రైతు సంఘాల నాయకులు ఆరో పిస్తున్నారు. 840అడుగులకు శ్రీశైలం నీటిమట్టం చేరిన వెంటనే పోతిరెడ్డిపాడు గేట్లు తెరిచే అవకాశం ఉన్నట్లు కూడా కొంత మంది చర్చించుకుం టున్నారు. ఇదే జరిగితే ఒక పోతిరెడ్డిపాడు నుంచే ఒక రోజులో 30వేల క్యూసెక్కుల నీళ్లు తరలిపోయే అవకాశం ఉంది. అలాగే ముచ్చుమర్రి, హాంద్రి నీవాల నుంచి కూడా వేలాది క్యూసెక్కుల నీళ్లు ఆంధ్ర ప్ర దే శానికి తరలిపో తాయి. కృష్ణానదిపై తెలంగాణ వాటా కోసం ప్రభుత్వం పోరాటం చేస్తూనే బేషజాలకు పోకుండా గత ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన పీఆర్ఎల్ఐ ప్రాజెక్టులోని మెగా మోటర్ల ద్వారా కృష్ణానదిలోని తెలంగాణ వాటాలో కొంత మేరకైనా విని యోగించుకోవాల్సిన తక్షణ అవ సరం ఉందని ఆ వైపు ప్రభుత్వం ఆలో చ చేయాలని సాగునీటి రంగ నిపుణులు, రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

నార్లాపూర్ రిజర్వాయర్‌లో బీఆర్ఎస్ హయాంలో పంపింగ్ చేసిన 2టీఎంసీల నీళ్లు మాత్రమే ఉన్న దృశ్యం

100 కిలోల నకిలీ విత్తనాల పట్టివేత

మరికల్, జూన్ 1 : మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ చేసిన నకిలీ పత్తి విత్తనాలను ఆదివారం నారాయణపేట జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మరికల్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి పట్టుకున్నారు. ఈఘటనకు సంబం ధించి మరికల్ ఎస్సై రాము కథనం మేరకు మరికల్ మండల కేంద్రానికి చెందిన శ్రీనివాసులు, ధన్వాడ మండలం హన్‌మాన్‌పల్లి గ్రామానికి చెందిన వెంక టయ్య మరిక ల్లో కుమ్మరివా డలో ఓ ఇంట్లో 100కిలోల నకిలీ పత్తి విత్తనాలు ఉంచి రైతులకు అమ్ముతున్నారనే సమా చారం మేరకు దాడులు నిర్వ హించగా వారి వద్ద నకిలీ పత్తి విత్తనాలు లభ్యమైనట్లు తెలిపారు. విత్తనాలకు ఏవో రహమాన్ ఖాన్ పంచనామా నిర్వ హిం చా మరికల్ ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తుంగభద్రకు నిలకడగా వరద

- ఇన్‌ఫ్లో 22,050 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 263 క్యూసెక్కులు
- ప్రస్తుత నీటి నిల్వ 17.166 టీఎంసీలు

అయిజ, జూన్ 1 : కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వానలకు తుంగభద్ర ప్రాజెక్టుకు వరద నిలకడగా కొనసాగుతున్నది. ఎగువ ప్రాంతాల నుంచి టీబీలోకి వరద చేరుతుండటంతో డ్యాంలో నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. ఆదివారం ఇన్‌ఫ్లో 22,050 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 263 క్యూసెక్కులు నమోదైంది. గరిష్ఠ నీటిమట్టం1633 అడుగులకు గానూ ప్రస్తుతం 1596.35 అడుగులు ఉండగా, 105.788 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 17.166 టీఎంసీల నీటి నిల్వ ఉంది. అలాగే కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు వరద చేరుతోంది. ఇన్‌ఫ్లో 3,291 క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 3,291 క్యూసెక్కులు దిగువన ఉన్న సుంకేసుల బరాజ్‌కు చేరుతోంది. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8.5 అడుగుల మేర నీటిమట్టం ఉన్నది.

అధికారుల నిర్లక్ష్యం వల్లే తన తండ్రి మృతిచెందాడని..

- శ్మశానంలో వీడియో సోషల్ మీడియాలో పోస్టు
- పారిశుధ్య చర్యలు చేపట్టకపోవడంతో డెంగీ సోకిందని ఆరోపణ

శ్మశానంలో విలపిస్తూ వీడియో తీస్తున్న యువకుడు

వడ్డేపల్లి, జూన్ 1 : మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్లే తన తండ్రి మృతి చెందా డని విలపిస్తూ తండ్రి అంత్యక్రియల అనంతరం శ్మశానంలో నుంచే ఒక యువకుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అది వైర ల్ మారింది. వివరాల్లోకి వెళ్తే మున్సిపాలిటీ కేంద్ర వైఖ శాంతిన గ్ 10వ వార్డులో నివాసం ఉంటున్న తిరుపాల్ (66) అనే వృద్ధుడికి తీవ్ర జ్వరం రాగా కర్నూల్ ప్రభుత్వ దవా ఖానకు తరలిం చా అక్కడి డాక్టర్లు డెంగీగా గుర్తించారు. వైద్యం అందిం చినప్పటికీ ఫలితం లేక పోకపోవడంతో వృద్ధుడు మృతి చెందాడు. తండ్రి అంత్యక్రియల అనంతరం కుమారుడు దురేం ధ్ యాదవ్ శ్మశానంలో విలపిస్తూ వీడియో తీయగా అది వైర ల్ మారింది. మున్సిపల్ కమిషనర్ కాలనీల్లో సరిగ్గా పారిశుధ్య పనులు చేయిం చ పోక డతో అకాల వర్షాలకు కాలనీల్లో మురుగు పెరుక పోయి అంటురోగాలు ప్రబల డతో తన తండ్రికి డెంగీ వ్యాధి సోకి మృతి చెందా డని వీడి యోలో ఆవేదన వ్యక్తం చేశాడు. కాలనీల్లో కంప చెట్లు, డ్రైనేజీల్లో మురుగు పేరుక పోవడం ఇలా అనేక కార ణాలతో రోగాలు ప్రబలుతున్నాయని ఇక నైా మున్సిపాలిటీ అధికారులు స్పందించాలని కోరాడు.

బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకరావాలి

- బస్టాండ్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టిన గ్రామ యువకుడు
- మద్దతు తెలిపిన బీఆర్ఎస్ నాయకలు, యువకులు

పెంట్లవెల్లి, జూన్ 1 : 'డంపింగ్ యార్డులా...బస్టాండ్' అనే శీర్షికతో నమస్తే తెలంగాణ దినపత్రికలో బస్టాండ్ దుస్థితిపై ఆదివారం వార్త కథనం ప్రచురించింది. ఈ వార్తకు స్పందిస్తూ..పెంట్లవెల్లి గ్రామ యువకుడు మేఘరాజు బస్టాండ్ ఆవరణలో ఆదివారం టెంట్ వేసుకొని తన తల్లి చేతుల మీదుగా పూలమాల వేయించుకొని నిరాహార దీక్ష చేపట్టాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 28 ఏండ్లుగా బస్టాండ్ వినియోగంలో లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఆర్టీసీ అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా స్పందించకపోవడం విడ్డూరమన్నారు. శాంతి యు తంగా బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగ బద్ధంగా మండల ప్రజలకు బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో నేను నిరాహార దీక్ష చేస్తూంటే.. కొందరు అధికార పార్టీ నాయకులు జీర్ణించుకోలేక దీక్షను భగ్నం చేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. చివరకు పో లీసులతో నిరాహార దీక్ష విరమించాలని ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆయన తె లిపారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా పెంట్లవెల్లి బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకొచ్చే వరకు దీక్షను విరమించేది లేదని ఆయన పేర్కొన్నారు.

దీక్షకు పెద్ద ఎత్తున మద్దతు

గ్రామ యువకుడు మేఘరాజు చేపట్టిన నిరాహార దీక్షకు తొలిరోజు రహదారిపై వెళ్లే ప్రయాణికులు, పట్టణానికి చెందిన యువకులు, మేధావులతో పాటు, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవు రాజు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గోవు రాజు మాట్లాడుతూ బస్టాండ్ నిర్మించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క బస్సు కూడా బస్టాండ్‌లోకి వెళ్ల లేదంటే ఆర్టీసీ అధికారులు ఎంత మొద్దు నిద్రలో ఉన్నారో ఇట్టే అ ర్థమవుతుందని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్‌ని వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు గ్రామ యువకుడు చేపట్టిన నిరాహార దీక్షకు బీఆర్ఎస్ తరపున పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ దీక్ష శిబిరంలో గ్రామ యువకులు అక్బర్, మహ్మదుల్లా, యాసిన్, ఫిరోజ్‌ఖాన్, చెన్నకేశవ్, గోవు వెంకీ, ప్రయాణికులు లక్ష్మీదేవమ్మ, మణెమ్మ పాల్గొన్నారు.



నిరాహార దీక్ష చేపట్టిన యువకుడు మేఘరాజు, మద్దతు తెలిపిన నాయకులు

బొలెరో వాహనం దగ్ధం

నవా బ్‌పేట, జూన్ 1 : కోస్గి మండలం ముర్రీఫా గ్రామానికి చెందిన నరేశ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం నవా బ్‌పేట మండలం ఫతేపూర్ మైసమ్మ ఆలయం వద్దకు మొక్కులు చెల్లించుకు నే దకు బొలెరోలో వస్తున్నారు. మైసమ్మ ఆలయం సమీపంలోకి రాగానే షార్ట్ సర్క్యూట్‌తో వాహనంలో మంటలు చెల రేగాయి. గమనిం చు నరేశ్ అతడి కుటుంబ సభ్యులు వాహనంలో నుంచి బయటకు దిగి వెళ్లి పోయారు. ఈ క్రమంలో వాహనంలో ఉన్న సిలిం డ్ ఒక్కసారిగా పేల డంతో బొలెరో వాహనం మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. వాహనాల రాక పోకలు రెండుగం టల పాటు నిలి చిపో యాయి. ఫైరింజన్ సాయంతో మంటలను ఆర్పి వేశారు. పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసి వాహనాల రాక పోకలను పునరుద్ధరిం చారు.